జగనన్న గెలుపు పేదల గెలుపు

- ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు
- బాలశౌరి వ్యాఖ్యలపై ధ్వజం
- డ్వాక్రా మహిళలకు ఆసరా కింద రూ.9,62,21,205 పంపిణీ



నాగాయలంక మార్కెట్ యార్డులో జరిగిన డ్వాక్రా మహిళల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

నాగాయలంక: రానున్న ఎన్నికల్లో జగనన్న గెలుపే పేద వర్గాల గెలుపని, ప్రజలంతా ఆయనకు అండగా నిలవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే, బందరు పార్లమెంట్ ఇన్‌చార్జి సింహాద్రి రమేష్‌బాబు పిలుపునిచ్చారు. డీఆర్‌డీఏ-వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో విడుదల చేసిన నాలుగో విడత ఆసరా పథకం నాగాయలంక మండలంలో చెక్కుల పంపిణీ సందర్భంగా రేమాల వారిపాలెంలోని మార్కెట్ యార్డు ఆవరణలో సోమవారం భారీ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సింహాద్రి మాట్లాడుతూ బందరు ఎంపీ బాలశౌరి చేసిన అభ్యంతరకర వాఖ్యలపై తీవ్రంగా ధ్వజమెత్తారు. అటువంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలను బాలశౌరి తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు చేతుల మీదుగా మండలంలోని 1121ఎస్‌హెజీ గ్రూపులకు చెందిన 12,020 మంది సభ్యులకు రూ.9,62,21,205 మొత్తానికి చెక్కులు పంపిణీ చేశారు.

తొలుత దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే ఇతర నాయకులు నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. చెక్కుల పంపిణీ అనంతరం సీఎం జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకం చేశారు. వైఎస్సార్ సీపీ రైతు విభాగం మూడు జిల్లాల జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు మాట్లాడుతూ గ్రామాలలో సైతం సంక్షేమ పథకాలను ప్రతిపక్షాలు సైంధవుల్లా అడ్డు కుంటున్నారన్నారు. డీఆర్‌డీఏ ఏరియా కోర్డినేటర్ జి.రవిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు మోకా బుచ్చిబాబు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మద్ది చిన్నారి, పీఏసీఎస్ అధ్యక్షుడు ముమ్మారెడ్డి సాంబశివరావు(చంటి), తోట సాయిబాబు, సర్పంచ్‌లు అంబటి శ్యామ్ ప్రసాద్, తోట లంకమ్మ, పార్టీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్ను రంగారావు, వైస్ ఎంపీపీ పరిశె అమ్మన్న, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పరిశె యేసయ్యగౌడ్, వెలుగు ఏపీఎం కేవై దాస్, వెలుగు సీసీలు, వీఓఏలు మండల సమాఖ్య నాయకులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కోడూరు: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తూ, వారికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కూడా ఎల్లవేళలా ముందుంటుందని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. మండలంలోని నరసింహాపురం శివారు లింగన్నకోడు డ్రైన్‌పై రూ.43.4 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించే వంతెనకు రమేష్‌బాబు సోమవారం శంకుస్థాపన చేశారు. డ్రైన్‌పై గతంలో వంతెన కుప్పకూలిపోవడంతో ఆయకట్ట రైతులు పొలాలకు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో సానుకూలంగా స్పందించి నూతన వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఎంపీ గ్రాంట్ ద్వారా రూ.25 లక్షలు, రాజ్యసభ సభ్యుడి గ్రాంట్ ద్వారా రూ.18.4 లక్షల నిధులతో ఈ వంతెన నిర్మాణం జరుగుతోందని, పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని రమేష్‌బాబు చెప్పారు. పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులను ఆదేశించారు. ముందుగా వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావుతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకట సత్యన్నారాయణ, పార్టీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, జిల్లా రైతు విభాగం కార్యదర్శి కొండవీటి వీరవెంకట నారాయణరావు, సచివాలయాల మండల కన్వీనర్ కడవకొల్లు శ్రీనివాసరావు, కోట పద్మావతి వరప్రసాద్, కేడీసీసీబీ మాజీ డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు, ఎస్సీసెల్ మండల కన్వీనర్ వెన్నా ప్రసాద్, డ్రైనేజీ డీఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, ఏఈలు చిరంజీవి, అబ్దుల్ కరీమ్, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో అనపర్తి ఎమ్మెల్యే



మోపిదేవి: స్థానిక శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని తూర్పు గోదావరి జిల్లా అనపర్తి శాసన సభ్యుడు సూర్యనారాయణ రెడ్డి కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తొలుత ఆలయ ప్రదక్షిణ చేసిన అనంతరం నాగపుట్టలో పాలపోసి మొక్కుబడి చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు బుద్దు సతీష్‌శర్మ, ఫణికుమార్ శర్మ స్వామివారికి అభిషేకం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదాలు అందించి ఆలయ మర్యాదలతో సత్కరించారు.

ఉపాధి హామీ పథకం ఏపీఓగా ముత్యాలు



నాగాయలంక: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎన్‌ఆర్‌ఈజీఎస్) మండల నూతన ఏపీఓ గా టి.వి.ఎన్ ముత్యాలు సోమవారం సంస్థ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన బంటుమిల్లి మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన రవికుమార్ కోడూరు మండలానికి బదిలీ అయ్యారు. ముత్యాలు గతంలో 2014 నుంచి 2018 ఫిబ్రవరి వరకు నాగాయలంక ఏపీఓగా పనిచేశారు. కార్యాలయ సిబ్బంది, క్షేత్ర స్థాయి సహాయకులు ఆయనకు స్వాగతం పలికి అభినందించారు.

ఆశ్రమ పాఠశాలకు ప్రింటర్ బహూకరణ



మోపిదేవి: స్థానిక ఆశ్రమ పాఠశాలకు విశ్రాంత ఉపాధ్యాయుడు రావి దుర్గా సుధాకరరెడ్డి, సౌదామిని దంపతులు రూ.20 వేల విలువగల ప్రింటర్‌ను సోమవారం అందజేశారు. ఎంఈవో-1, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్‌డీ సాగర్‌కు ప్రింటర్‌ను అందించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కంఠంనేని కుటుంబరావు, ఉపాధ్యాయుడు కె రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కారుమంచి, మోటేపల్లిలకు సత్కారం

పెడన: గూడూరు పీఏసీఎస్ అధ్యక్షునిగా కారుమంచి కామేశ్వరరావు, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్‌గా మోటేపల్లి రత్నారావుల నియామకంతో వారిరువురిని వైఎస్సార్ సీపీ పెడన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉప్పాల రమేష్(రాము)అభినందించి సత్కరించారు. వారిరువురూ సోమవారం రామును పెడన వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని దుశ్శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గూడూరు ఎంపీపీ సంగా మధుసూదనరావు, వైఎస్సార్ సీపీ గూడూరు మండల అధ్యక్షుడు పర్ణం మహాలక్ష్మయ్యనాయుడు, నాయకులు గరికపాటి రామానాయుడు, అచ్యుతరావు, భైరవలింగం తదితరులున్నారు.

కరాటేలో శరవణ్‌రాజ్‌కు ప్రథమ బహుమతి

బంటుమిల్లి: మండల పరిధిలోని ఆముదాలపల్లి పంచాయతీ శివారు జయపురం గ్రామానికి చెందిన బి.శరవణ్‌రాజ్ కరాటే కుమితే, కటా విభాగాల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించాడు. ఈ నెల 4వ తేదీన బాపట్లలో ఇంటర్ స్టేట్ ఇన్విటేషనల్ కరాటే చాంపియనషిప్-2024 రాష్ట్ర స్థాయిలో నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న శరవణ్‌రాజ్ 11 సంవత్సరాల విభాగంలో కుమితే పోటీలో ప్రథమ స్థానం, కటా విభాగంలో ద్వితీయ స్థానం దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా శరవణ్‌రాజ్‌ను కరాటే కోచ్‌లు ఎస్.వెంకటేశ్వరరావు, బి.రమణ, నిర్వాహకులు వెంకటేశ్వరరావు, మోహన్‌రావు, నాగేశ్వరరావు అభినందించారు.

మీ ఆశీస్సులు కావాలి...జగన్‌ను మళ్లీ సీఎం చేయాలి

వైఎస్సార్ సీపీ పెడన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉప్పాల రమేష్(రాము)



ఉప్పాల రమేష్‌కు హారతి ఇస్తున్న వృద్ధురాలు

పెడన: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయడానికి మీ ఆశీస్సులు కావాలని, అందుకు మీరంతా ఏకతాటిపై ఫ్యాన్ గుర్తుపై రెండుసార్లు బటన్ నొక్కి ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ పెడన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉప్పాల రమేష్(రాము) అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన పెడన మండలం కూడూరు గ్రామంలో విస్తృతంగా పర్యటించి గ్రామస్తులను, గ్రామపెద్దలను కలిసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు.ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా రామును గ్రామపెద్దలు పలువురు ఆశీర్వదించగా, మరికొందరు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజులపాటి వాణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండవీటి నాగబాబు, నాయకులు అచ్చుతరావు, రామానాయుడు, భైరవలింగం, ఆయా విభాగాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ధ్యేయంగా జగన్ పాలన

పేర్ని కిట్టు



పేర్ని కిట్టును సన్మానిస్తున్న దృశ్యం

మచిలీపట్నంటౌన్: రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. నగరంలోని శారదానగర్ సీయోను ప్రార్థనా మందిరంలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిట్టు మాట్లాడుతూ పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నవరత్న పథకాలను అమలు చేశారన్నారు. ఈ పథకాల ద్వారా పేద, మధ్య తరగతి ప్రజల జీవితాల్లో ఆర్థికంగా, సామాజికంగా మార్పులు వచ్చాయన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు పేద, మధ్య తరగతి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా పేర్ని కిట్టును సీయోను ప్రార్థనా మందిరం పాస్టర్ మేడూరి సద్గుణరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం మార్కెట్ యార్డు చైర్మన్ గాదెల్లి డేవిడ్ శామ్యూల్‌ను సన్మానించారు. దళిత జేఏసీ నాయకుడు గంధ్రపు శీనయ్య మాష్టారు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ జక్కుల ఆనందబాబు (జానీ), కార్పొరేటర్ మాచవరపు రాంప్రసాద్, కో-ఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి, మాజీ కౌన్సిలర్ కొక్కిలిగడ్డ శరత్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు బందెల థామస్ నోబుల్, గాజుల భగవాన్, బూరగ రామారావు, దళిత జేఏసీ నాయకులు కొడమంచిలి చంద్రశేఖర్, కర్ర కృష్ణారావు పాల్గొన్నారు.

ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సీసీఎస్ డీఎస్పీ



ఎస్పీని కలుసుకున్న సీసీఎస్ డీఎస్పీ సుభాష్

కోనేరుసెంటర్: బందరు సీసీఎస్ డీఎస్పీగా ఎ.సుభాష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా విజయవాడ ప్రధాన కార్యాలయం నుంచి బందరు సీసీఎస్ డీఎస్పీగా బదిలీ అయిన సుభాష్ బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మిని మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేశారు. సుభాష్ 2018 గ్రూపు-1 అధికారిగా ఎంపికై పార్వతీపురం, విజయవాడలో డీఎస్పీగా పనిచేశారు. విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించి నేరాల నియంత్రణకు కృషి చేస్తూ పోలీసుశాఖకు మంచి పేరు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



రుద్రవరం జెడ్పీ హైస్కూలు 1999 -2000 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు

కోనేరుసెంటర్: బందరు మండలం రుద్రవరంలోని శ్రీమతి ఆలపాటి ధనలక్ష్మి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఘనంగా జరిగింది. ఈ పాఠశాలలో 1999 -2000 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు సుమారు 24 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై కలుసుకుని తమ తీపి జ్ఞాపకాలను జ్ఞప్తికి తెచ్చుకున్నారు. ఆనాడు తరగతి గదుల్లో తాము చేసిన అల్లరి, చిలిపి పనులను తలుచుకుంటూ ఆనందడోలికల్లో ఊరేగారు. అనంతరం నాడు తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఆత్మీయంగా సత్కరించారు. ఆద్యంతం ఆహ్లాదకర వాతావరణంలో ఈ కార్యక్రమం జరిగింది.

కలెక్టర్‌ను కలిసిన నూతన తహసీల్దార్లు



తహసీల్దార్లతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు చిత్రంలో ఆర్డీవో వాణి

చిలకలపూడి(మచిలీపట్నం): బందరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆయా మండలాలకు నియమితులైన తహసీల్దార్లు సోమవారం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ పి.రాజాబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. బందరు ఆర్డీవో ఎం.వాణితో కలిసి వీరు కలెక్టర్‌ను కలిశారు. కలెక్టర్ వారితో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అంకితభావంతో విధులు నిర్వహించాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పెడన తహసీల్దారుగా రాంబాబు బాధ్యతల స్వీకరణ

పెడన: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం చేపట్టిన బదిలీల్లో భాగంగా పెడన తహసీల్దారుగా ఆర్.రాంబాబు సోమవారం సాయంత్రం బాధ్యతలను స్వీకరించారు. ఇన్‌చార్జి తహసీల్దారుగా వ్యవహరిస్తున్న డెప్యూటీ తహసీల్దారు కె.పూర్ణచంద్రరావు నుంచి బాధ్యతలను స్వీకరించారు. ఈయన భీమవరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంటుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. నూతనంగా బాధ్యతలను చేపట్టిన రాంబాబుకు డీటీ పూర్ణచంద్రరావుతో పాటు ఎన్నికల డీటీ కల్పన, ఆర్‌ఐలు మణికుమార్, సత్యనారాయణ, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

బందరు తహసీల్దార్‌లుగా సతీష్, లక్ష్మి బాధ్యతల స్వీకరణ

కోనేరుసెంటర్: బందరు తహసీల్దార్‌లుగా పి.సతీష్, పి.లక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా ద్వారకా తిరుమల నుంచి సతీష్‌ను బందరు నార్త్ మండలానికి, గణపవరం నుంచి లక్ష్మిని సౌత్ మండలానికి తహసీల్దార్‌లుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వారిరువురు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన శ్రీవిద్య వారికి బాధ్యతలను అప్పగించారు. శ్రీవిద్యను మోపిదేవి మండలానికి బదిలీ చేయటంతో విధుల నుంచి ఆమె రిలీవ్ అయ్యారు.

నాగాయలంక తహసీల్దార్‌గా సుందరరాజు

నాగాయలంక: మండల నూతన తహసీల్దార్‌గా ఎం.సుందరరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. తొలుత కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు ఆయనకు స్వాగతం పలికి పూల బొకేలతో అభినందించారు. అనంతరం ఆయన మార్కెట్ యార్డులో జరిగిన ఆసరా సభ వద్ద స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబును మర్యాద పూర్వకంగా కలిశారు.

బంటుమిల్లి తహసీల్దార్‌గా రవికుమార్

బంటుమిల్లి: బంటుమిల్లి తహసీల్దార్‌గా వై.రవికుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన భీమవరం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంవీ సత్యన్నారాయణ ఉద్యోగోన్నతిపై ప్రకాశం జిల్లా సివిల్ సప్లయిస్ మేనేజరుగా బదిలీ అయ్యారు. విధుల్లో చేరిన తహసీల్దార్ రవికుమార్‌ను వీఆర్‌ఓలు, వీఆర్‌ఏలు, కార్యాలయ సిబ్బంది శాలువలతో సత్కరించారు.

గూడూరు తహసీల్దారుగా శాంతి

గూడూరు: గూడూరు తహసీల్దారుగా ఎస్ఎస్ శాంతి సోమవారం బాధ్యతలను స్వీకరించారు. బుట్టాయిగూడెం తహసీల్దారుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఆమె గూడూరుకు వచ్చారు. బాధ్యతలను స్వీకరించిన అనంతరం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇక్కడ తహసీల్దారుగా ఉన్న పి.విజయ్‌ప్రసాద్ కాకినాడ రూరల్‌కు బదిలీ అయిన విషయం విదితమే.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ శ్రీవిద్య

మోపిదేవి: మండల తహసీల్దార్‌గా మేడపాటి శ్రీవిద్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మచిలీపట్నం తహసీల్దార్‌గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. నవరత్నాలు పేదలందరికీ ఇల్లులో భాగంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషిచేస్తానని తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో అధికారులు నూతన తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ కె.నవీన్‌కుమార్ రాజమండ్రి సమీపంలోని ఉండ్రాజవరం మండలానికి బదిలీపై వెళ్లినట్లు అధికారులు తెలిపారు.

నందం రామారావుకు తెలుగుభాష సేవారత్న పురస్కారం



తెలుగు భాష సేవారత్న పురస్కారాన్ని అందుకుంటున్న సీనియర్ జర్నలిస్ట్ నందం రామారావు

మచిలీపట్నంటౌన్: మచిలీపట్నంకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ నందం రామారావు సోమవారం తెలుగుభాషా సేవారత్న పురస్కారాన్ని అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో జర్నలిస్టుగా, కథ, నవలా రచయితగా లబ్ధప్రతిష్ట పొందిన నందం రామారావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ పురస్కారాన్ని తెలుగు భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.విజయబాబు, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, నాగార్జున విశ్వవిద్యాలయం వీసీ పి.రాజశేఖర్, ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ తదితరుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. తెలుగు భాష సేవారత్న పురస్కారాన్ని అందుకున్న రామారావుకు పలువురు నగర ప్రముఖులు అభినందనలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మచిలీపట్నంటౌన్: నగరంలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎలక్ట్రికల్ ఈఈ ఎం.భాస్కరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు మాచవరం కోతి బొమ్మ సెంటర్, పెడన బైపాస్‌రోడ్డు, మెహర్‌బాబా రైస్‌మిల్ ఎదురుగా ఉన్న ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి, సహకరించాలని ఆయన కోరారు.

నగరంలో 98.97 శాతం పింఛన్ల పంపిణీ

మచిలీపట్నంటౌన్: మచిలీపట్నం నగరంలో వైఎస్సార్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారంతో ముగిసింది. నగరంలో మొత్తం 19,259 పింఛన్లు ఉండగా వీటిలో 19,060 పింఛన్లు పంపిణీ చేశారు. 199 పింఛన్ల పంపిణీ వివిధ కారణాల వల్ల జరగలేదు. దీంతో నగరంలో 98.97 శాతం పింఛన్ల పంపిణీ జరిగినట్టు అధికారులు తెలిపారు.

భూమిపై రైతులకు దక్కిన హక్కులు

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పమిడిముక్కల: గోపాలకృష్ణాపురం వాసుల 60 ఏళ్ల కల నెరవేరిందని, 24 మంది ఎస్సీ రైతులకు భుమిపై హక్కులు దక్కాయని ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ అన్నారు. చోరగుడి శివారు గోపాల కృష్ణాపురంలో ఎంపీటీసీ సభ్యుడు మత్రి దుర్గారావు ఆధ్వర్యంలో జరిగిన రైతులకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. 83 కుటుంబాలకు చెందిన 25 మంది రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. శ్రీ చలవ గంగానమ్మ తల్లి విగ్రహ స్థాపన కార్యక్రమంలో ఎంపీటీసీ మత్రి దుర్గారావు, శ్రీలక్ష్మి దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే అనిల్‌కుమార్ మాట్లాడుతూ పట్టాలు పొందిన రైతులంతా భూమిని సాగుచేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. పిల్లలను బాగా చదివించుకోవాలని సూచించారు. గ్రామంలో గడప గడపకు నిధులతో నిర్మించిన సిమెంట రోడ్లను ప్రారంభించారు. దాత చెన్నకేశవుల మల్లేశ్వరరావు గ్రామంలోని 300 మంది ఆడపడుచులకు చీరెలు పంపిణీ చేశారు. పట్టాల పంపిణీకి కృషిచేసిన ఎమ్మెల్యే అనిల్‌కుమార్, ఎంపీటీసీ దుర్గారావును గ్రామస్తులు సత్కరించారు.

లలితాదేవి జీవితం ఆదర్శనీయం

మచిలీపట్నంటౌన్: సీనియర్ కమ్యూనిస్టు నాయకురాలు మోదుమూడి లలితాదేవి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పెనుముచ్చ దుర్గాభవాని అన్నారు. స్థానిక భాస్కరపురంలో సీపీఐ నాయకుడు మోదుమూడి రామారావు నివాసంలో లలితాదేవి 26వ వర్ధంతి నిర్వహించారు. దుర్గాభవాని తదితరులు లలితాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కేవీవీ ప్రసాద్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవీ సుందరరామరాజు, సీపీఐ జిల్లా నాయకులు నార్ల వెంకటేశ్వరరావు, తాటిపర్తి తాతయ్య, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు మల్లుపెద్ది రత్నకుమారి, రాష్ట్ర చేనేత కార్మిక సంఘం నాయకుడు కట్టా హేమ సుందరరావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభం

నర్సాపురం టు హైదరాబాద్ వయా కృత్తివెన్ను

కృత్తివెన్ను: నర్సాపురం నుంచి హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సు సర్వీసును సోమవారం నుంచి ప్రారంభించినట్లు ఆర్టీసీ జోనల్ చైర్మన్ పిన్నెంటి మహేష్ తెలిపారు. తీరప్రాంతాల నుంచి అధిక శాతం మంది నిత్యం హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తున్న విషయాన్ని గుర్తించి వారికి అందుబాటులో ఉండేలా ఈ సర్వీసును ప్రారంభించామన్నారు. నర్సాపురంలో రాత్రి 8 గంటలకు ప్రారంభమయ్యే ఈ బస్సు కృత్తివెన్ను, బంటుమిల్లి, మచిలీపట్నం మీదుగా ఉదయానికి హైదరాబాద్ చేరుతుందన్నారు. ఆన్‌లైన్ బుకింగ్ సైతం ఉందని, ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆటో, బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలు

కృత్తివెన్ను: ఆటో బైక్ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరు గాయాలపాలైన సంఘటన సోమవారం ఉదయం కృత్తివెన్ను ప్రధాన సెంటరులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృత్తివెన్ను ప్రధాన సెంటరు నుంచి గరిశపూడి వైపు వెళుతున్న ఆటో లక్ష్మీపురం వైపు నుంచి వస్తున్న బైక్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ద్విచక్ర వాహనదారునితో పాటు ఆటో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. వీరిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.